www.prajasakti.com
ప్రజాశక్తి
మంగళవారం 16 మే 2023
5
అన్నమయ్య

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ గిరీష

దైవ దర్శనానికి వెళ్లి వస్తూ..

మృత్యు ఒడిలోకి

ప్రమాదంలో ఛిద్రమైన బాలుడి తల

వాహనంలో చిక్కుకుపోయిన నలుగురి మృతదేహాలు

చెల్లాచెదురుగా పడిన మృతదేహాలు

తుఫాన్ వాహనాన్ని ఢీకొన్న లారీ

ఏడుగురు దుర్మరణం

మరో ఏడుగురికి తీవ్ర గాయాలు

ఇద్దరి పరిస్థితి విషమం

మృతులంతా సమీప బంధువులు

ఘటనా స్థలాన్ని పరిశీలించిన ఎస్‌పి, ఆర్‌డిఒ, డిఎస్‌పి

కారుల్లో ఇరుక్కున్న మృతదేహాలు

రోడ్డు ప్రమాద ఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న కడప జిల్లా ఎస్‌పి అన్బురాజన్

రోడ్డు ప్రమాద మృతులు

1. కాటసాని సుభద్ర (38) (కంప్లీకొట్టాలు, బళ్లారి),
2. కాటసాని లిఖిత్ కుమార్‌రెడ్డి(11) (కంప్లీకొట్టాలు, బళ్లారి),
3. కంచెరెడ్డి సునీల్ కుమార్‌రెడ్డి (27) (నేదరపేట, కొండాపురం),
4. ఎస్.లక్ష్మీదేవి(38) (కంప్లీకొట్టాలు, బళ్లారి),
5. ఎం.సుమలత (38) (మైలవరం)
6. కొంచెరెడ్డి వెంకటలక్ష్మి(55) (కృష్ణాపురం, తాడిపత్రి)
7. భూమిరెడ్డి సుధాకర్‌రెడ్డి (38) (డ్రైవర్, అబకంపల్లె, లింగాల)

ప్రజాశక్తి-కొండాపురం

దైవ దర్శనానికి వెళ్లి వస్తూ మృత్యు ఒడికి చేరుకున్నారు. తిరుమలకు వెళ్లి ఏడు కొండల స్వామిని దర్శించుకొని వస్తుండగా, జరిగిన రోడ్డు ప్రమాదంలో ఏడుగురు మృతి చెందగా, మరో ఐదుగురు తీవ్ర గాయాలపాలయ్యారు. ఈ సంఘటన సోమవారం ఉదయం 5.15 గంటలకు చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే... అనంతపురం జిల్లా తాడిపత్రి, కర్నాటకలోని బళ్లారి జిల్లా కంప్లీకొట్టాలకు చెందిన 14 మంది బంధువులు తిరుమల వెంకటేశ్వరస్వామిని దర్శనానికి తుఫాన్ వాహనంలో వెళ్లారు. దర్శనం అనంతరం అదే వాహనంలో స్వగ్రామాలకు బయలుదేరారు. మరో 20 నిమిషాలలో ఇంటికి చేరుతామనుకున్న సమయంలో కడప-తాడిపత్రి ప్రధాన రహదారిలో వైఎస్ఆర్ జిల్లా కొండాపురం మండలం ఏటూరు గ్రామ సమీపంలో వీరందరూ ప్రయాణిస్తున్న తుఫాన్ వాహనాన్ని తాడిపత్రి వైపు నుంచి కడప వైపుకు వెళుతున్న పది టైర్ల లారీ అదుపుతప్ప ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఏడుగురు అక్కడికక్కడే మృతి చెందారు. మరో ఏడుగురు తీవ్రంగా గాయపడ్డారు. దుర్మరణం పాలైన వారిలో నలుగురు మహిళలు ఒక బాలుడు, ఓ అవివాహితుడు, డ్రైవరు ఉన్నారు. గాయపడిన ఏడుగురిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. గాయపడిన వారిని పోలీసులు సహాయంతో అంబులెన్స్ వాహనాన్ని పిలిపించి తాడిపత్రికి తరలించారు. అక్కడ నుంచి మెరుగైన వైద్యం కోసం అనంతపురం జిల్లా ఆస్పత్రికి తరలించారు. లారీ డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగా ఈ ప్రమాదం చేటుచేసుకుంది. ప్రమాదం జరిగిన వెంటనే లారీని అక్కడే ఉంచి డ్రైవర్ పరారయ్యాడు. లారీ క్లీనర్ పోలీస్‌స్టేషన్‌లో లొంగిపోయాడు.

భారీగా తరలివచ్చిన స్థానిక ప్రజలు

సోమవారం ఉదయం జాతీయ రహదారిపై జరిగిన దుర్ఘటనలో ఏడుగురు అక్కడికక్కడే మృతి చెందడంతో చుట్టుపక్కల గ్రామాల ప్రజలు తండోపతండాలుగా చేరుకొని ఆవేదనకు లోనయ్యారు. ఒకే కుటుంబానికి చెందిన వారంతా మృతి చెందడంతో వారి బంధుల ఆర్థనాదాలతో ఆ ప్రాంతం మారుమోగింది.

ప్రమాదానికి గుంతలే కారణం

ఈ ప్రమాదానికి ప్రధాన కారణం జాతీయ రహదారిపై అధికంగా గుంతలు ఏర్పడడమే. ప్రమాదం జరిగిన ప్రాంతంలో రోడ్డుపై పెద్ద పెద్ద గుంతలు ఏర్పడి రోడ్డు మట్టి మీద వేయడంతో లారీ డ్రైవర్ తన వాహనాన్ని గుంతలలో పడకుండా తప్పించబోయి ఎదురుగా వస్తున్న తుఫాన్ వాహనాన్ని ఢీకొట్టాడు.

ఘటనా స్థలాన్ని పరిశీలించిన ఎస్‌పి, ఆర్‌డిఒ

సంఘటన జరిగిన ప్రాంతం హైవే కావడంతో ట్రాఫిక్‌కు ఇబ్బందులు కలుగకుండా కొండాపురం సిఐ సుదర్శన్ ప్రసాద్, ఎస్ఐ సత్యనారాయణలు ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఘటనా స్థలానికి ఎస్‌పి అన్బురాజన్, జమ్మల మడుగు ఆర్‌డిఒ శ్రీనివాసులు, డిఎస్‌పి నాగరాజు, కొండాపురం తహశీల్దార్ శోభన్‌బాబు తమ సిబ్బందితో చేరుకొని పరిస్థితిని సమీ క్షించారు. సంఘటనా స్థలాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. బంధువుల నుంచి మృతుల వివరాలను సేకరించి అనంతరం పోలీసులు అంబులెన్స్ వాహనాల్లో మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం తాడిపత్రికి తరలించారు.

ప్రమాదానికి కారణమైన లారీ

గాయపడినవారు

1. బోడేల నారాయణరెడ్డి,
2. బోడెల జయలక్ష్మి,
3. జి.ఆదిలక్ష్మి,
4. జి మోక్షితరెడ్డి
5. జి.యువన్‌రెడ్డి
6. చీరయ్యగారి మేఘనారెడ్డి
7. సీరయ్యగారి శిల్పారెడ్డి

వేగవంతంగా ఎన్‌సిడిసిడి సర్వే

వైద్యాధికారుల సమావేశంలో కలెక్టర్ గిరీష

ప్రజాశక్తి-రాయచోటి

జిల్లాలో ఎన్‌సిడిసిడి సర్వే లక్ష్యాన్ని వేగంగా పూర్తి చేయాలని కలెక్టర్ గిరీష వైద్యాధికారులను ఆదేశించారు. సోమవారం రాయచోటి కలెక్టరేట్ మినీ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి ఎన్‌సిడిసిడి సర్వే, అనీమియా నివారణ, ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ తదితర అంశాలపై వైద్యాధికారులు, ఎఎన్ఎంలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో దాదాపు 16 లక్షల మందికి సంబంధించి ఎన్‌సిడిసిడి సర్వే చేయాల్సి ఉందని ఇందులో ఇప్పటివరకు 12 లక్షల మందికి సర్వే పూర్తి చేశారన్నారు. మిగిలిన లక్ష్యాన్ని ఎఎన్ఎం, ఆశా, వైద్యాధికారి సమన్వయంతో త్వరితగతిన ఎన్‌సిడిసిడి సర్వే పూర్తి చేయాలన్నారు. గతవారం ప్రగతిలో వెనుకబడి ఉన్న కోనంపేట, సాకిబండ, శెట్టిగుంట, టి.సుండుపల్లె, వీరబల్లి తదితర కొన్ని పిహెచ్సీల ప్రగతిపై సమీక్షించి త్వరగా లక్ష్యాలను సాధించాలని సంబంధిత పిహెచ్‌సి వైద్యాధికారి, ఆశా, ఎఎన్ఎంలకు సూచించారు. సర్వే చేయడం మరియు ప్రగతి సాధనలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎన్‌సిడిసిడి సర్వే కొరకు ప్రతి ఎఎన్ఎం పరిధిలో అన్ని సచివాలయాల్లో ఉన్న వాలంటీర్లు అందరూ మ్యాప్ అయ్యారా లేదా అని పరిశీలించి మున్సిపల్ కమిషనరుతో సంప్రదించి వారిని మ్యాపింగ్ చేయించాలని మెడికల్ అధికారులను ఆదేశించారు. గ్యారంపల్లి, దేవలంపల్లి, రాచపల్లిలలో ప్రగతిలో వెనుకబడుతున్నారని.. అక్కడ క్షేత్రస్థాయిలో పర్యటించి సరిగా పనిచేయని ఎఎన్ఎంలను సస్పెండ్ చేయాలని డిఎంహెచ్ఒకు సూచించారు. హైపర్ టెన్షన్ సస్పెక్టెడ్ కేసులు 6853 పెండింగ్ లో ఉన్నాయని నాలుగైదు రోజులలో పెండింగ్ కేసుల పరీక్షలు పూర్తి చేయాలన్నారు. కోనంపేట, సాకిబండ, దేవలంపల్లి, పెద్దమండ్యం పిహెచ్సి పరిధిలో డయాబెటిస్ కేసుల పరీక్షలు త్వరగా పూర్తి చేయాలన్నారు. జిల్లాలో 5600 యాంటినెంటల్ కేసెస్ ఉండగా... 60 శాతం పరీక్షలు పూర్తి చేశారని ఈనెలాఖరులోపు మిగతా 40శాతం పూర్తిచేయాలని చెప్పారు. పిహెచ్‌సిలలో జనరల్ ఓపీ కేసుల పరీక్షలు పెరగాల్సి ఉందన్నారు. ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని జిల్లాలో పటిష్టంగా అమలు చేయాలని పేర్కొన్నారు. ప్రతి సచివాలయానికి హిమోగ్లోబిన్ టెస్టింగ్ కిట్టు సరఫరా జిల్లాలో తీవ్ర రక్తహీనత రక్తహీనతతో బాధపడుతున్న వారికి ప్రత్యేక దృష్టితో చికిత్సను అందజేయాలని కలెక్టర్ వైద్యాధికారులను ఆదేశించారు. ఇందుకు ప్రతి సచివాలయం పరిధికి హిమోగ్లోబిన్ టెస్టింగ్ కిట్లను సరఫరా చేస్తున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. టెస్టింగ్ కిట్ల ద్వారా హిమోగ్లోబిన్ శాతం కనుగొనడానికి ఏ విధంగా పరీక్ష చేయాలో అందరికీ ఒక రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించాలని డిఎంహెచ్ఒకు సూచించారు. ఈ సందరరేగా ఆరోగ్య మిత్ర కార్యకర్తలకు హిమోగ్లోబిన్ టెస్టింగ్ కిట్లను సమావేశంలో కలెక్టర్ అందజేశారు. సమీక్ష సమావేశంలో డిఎంహెచ్ఒ డాక్టర్ కొండయ్య, చైల్డ్ హెల్త్ ప్రోగ్రాం ఆఫీసర్, ఎన్సిడి జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ శేషగిరి బాబు, వైద్య ఆరోగ్యశాఖ డాక్టర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అప్పుల బాధతో రైతు ఆత్మహత్య

ప్రజాశక్తి-పెద్దమండ్యం

మండలంలోని కుడమలవాండ్లపల్లికి చెందిన బి.కుళ్లాయిరెడ్డి (40) అప్పుల బాధతో సోమవారం పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నారు. కుటుంబ సభ్యులు, పోలీసుల వివరాల మేరకు... టమోటా పంటసాగు కోసం కుళ్లాయిరెడ్డి రూ.రెండు లక్షలు అప్పు చేశారు. టమోటా ధర లేక పోవడంతో అప్పులు తీర్చలేక తమ పొలంలో పురుగులు మందు తాగి ఆత్మహత్యకు ప్రయత్నించారు. గమ నించిన గ్రామస్తులు 108 వాహనంలో రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం కడప రిమ్స్ ఆస్పత్రి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. పోలీసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మృతి చెందిన కుళ్లాయిరెడ్డి (ఫైల్‌ఫొటో)

అక్రమ కేసులతో ఉద్యమాలను ఆపలేరు

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

మదనపల్లె జిల్లా సాధనలో భాగంగా జెఎసి ఆధ్వర్యంలో ఏడాది క్రితం బి.కొత్తకోట జ్యోతి బస్టాండ్ వద్ద జరిగిన నిరసన కార్యక్రమంలో టిడిపి, జనసేన, అఖిలపక్ష నాయకులు 22 మందిపై కేసులు పెట్టినందుకు సోమవారం మదనపల్లి కోర్టుకు హాజరయ్యారు. మాజీ శాసనసభ్యులు దొమ్మలపాటి రమేష్, యశశ్వి రాజ్, రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి ఎస్.ఎం.ఫర్వీన్ తాజ్, రాజంపేట పార్లమెంట్ బిసి సెల్ అధ్యక్షులు పి.సురేంద్ర యాదవ్, టిడిపి బిసి సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి గుత్తికొండ త్యాగరాజు, జనసేన నాయకులు గంగారపు రామదాస్ చౌదరి, జంగాల శివరాం, సిపిఐ నాయకులు కృష్ణప్ప, మనోహర్‌రెడ్డి, టిడిపి నాయకులు దేరంగుల నారాయణ, మొటుకు శివ, తలారి మంజు, గట్టు చంద్ర తదితరులు కోర్టుకు హాజరైన వారిలో ఉన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పుంగనూరు, పీలేరు, మదనపల్లె, తంబళ్లపల్లి నియోజకవర్గాల ప్రజాభీష్టం మేరకు మదనపల్లి జిల్లాను ఏర్పాటు చేయవలసిన నాయకులే కేసులు కట్టించడం శోచనీయమని, మీకు చేతనైతే మంచి చేయాలని హితవు పలికారు. ప్రభుత్వ కార్యాలయాలకు, విద్య కేంద్రాలకు, రైతులకు, చేనేతలకు ఆరోగ్య కేంద్రాలకు అనుకూలంగా ఉన్న మదనపల్లెను జిల్లా చేయకుండా ఈ ప్రాంతానికి మోసం చేసిన వైసిపి ప్రభుత్వానికి ప్రజలే తగిన బుద్ధిచెబుతారని పేర్కొన్నారు. మదనపల్లి జిల్లా చేయకపోగా పైగా కేసులు పెట్టడం ఎంతవరకు సమంజసమన్నారు. ఈ ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయని, ఏ ప్రభుత్వమైనా ప్రజాభీష్టం మేరకు పనిచేయాలని, లేని పక్షంలో ప్రజలే బంగాళాఖాతంలో కలిపేస్తారని హెచ్చరించారు.

కోర్టుకు హాజరైన అఖిలపక్ష నాయకులు

ములకలచెరువులో టిడిపి, వైసిపి మధ్య ఘర్షణ

ప్రజాశక్తి-ములకలచెరువు

లోకేష్ పాదయాత్ర వంద రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా సోమవారం ముల కలచెరువులో సంఘీభావంగా పాదయాత్ర చేపట్టారు. టిడిపి నాయకులు, కార్యకర్తలు స్థానిక పెట్రోల్ బంక్ వద్దకు చేరుకొగా అప్పటికే వేచి చూస్తున్న వైసిపి కార్యకర్తలు వారి వద్ద నుంచి జెండాలను లాక్కున్నారు. టిడిపి, వైసిపి కార్యకర్తల మధ్య ఘర్షణ జరిగింది. సమాచారం తెలుసుకున్న పోలీసులు రెండు గ్రూపులను తరిమేశారు. అనంతరం టిడిపి నాయకులు పాదయాత్రను ప్రారంభించాలని ప్రయత్నించిన వైసిపి వర్గీయులు మళ్లీ అడ్డుకునే పరిస్థితి ఉండ డంతో పోలీసులు పాదయాత్రను అనుమ తించలేదు. కవ్వింపు చర్యలకు దిగుతున్న వైసిపి కార్యకర్తలను మాత్రం పోలీసులు ఏమీ అనలేదు. టిడిపి కార్యకర్తలను పోలీసులు అడ్డుకున్నారు. సంఘీభావ యాత్రకు అనుమతి లేదంటూ వెనక్కి వెళ్లిపోవాలని పోలీసులు అడ్డుకోవడంతో టిడిపి కార్యకర్తలు తిరుగుబాటు చేయడంతో పోలీసులు నియోజకవర్గ పరిశీలకుడు గురువారెడ్డితో పాటు పలువురు కార్యకర్తలను అదుపులోకి తీసుకొని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. సంఘటనా స్థలానికి మాజీ ఎమ్మెల్యే శంకర్ యాదవ్ చేరుకొని నాయకులకు, కార్యకర్తలకు భరోసా ఇచ్చారు. జాతీయ రహదారిపై కార్యకర్తలతో కలిసి శంకర్ రోడ్డుపై బైఠాయించారు. వైసిపి కార్యకర్తలు కట్టెలు, రాళ్లు, నీళ్ల బాటిళ్లు, కొబ్బరి కాయలతో దాడికి పాల్పడ్డారు. టిడిపి కార్యకర్తలు కూడా ప్రతి దాడులకు దిగుతుం డడంతో పోలీసులు లాఠీఛార్జి చేశారు. రాళ్ల దాడిలో పలువురు టిడిపి కార్యకర్తలు గాయపడ్డారు.

నిరసన తెలుపుతున్న టిడిపి నాయకులు

ఉచిత సమ్మర్ హాకీ కోచింగ్ క్యాంప్

మదనపల్లె అర్బన్: స్థానిక బిటి కాలేజ్ హాకీ గ్రౌండ్లో ఉచిత సమ్మర్ హాకీ కోచింగ్ క్యాంప్ నిర్వహిస్తున్నట్లు జిల్లా హాకీ అసోసియేషన్ సభ్యులు ప్రసాద్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ క్యాంప్‌లో 15 సంవత్సరాల లోపు బాల బాలికలకు హాకీ కోచింగ్ ఇస్తున్నట్లు తెలిపారు. ప్రతి రోజు ఉదయం, సాయంత్రం కోచింగ్ ఉంటుందని, ఆసక్తి గల విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చూసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోచ్‌లు వంశీ, నౌషాద్, పవన్ పాల్గొన్నారు.

'అర్జీలను వేగవంతంగా పరిష్కరించాలి'

ప్రజాశక్తి - రాయచోటి

ప్రజా సమస్యల సత్వర పరిష్కారార్థం స్పందన కార్యక్రమం ద్వారా స్వీకరించిన అర్జీలను వేగవంతంగా పరిష్కరించాలని కలెక్టర్ గిరీష పి.ఎస్. అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని స్పందన హాలులో ప్రజా ఫిర్యాదుల స్వీకరణ స్పందన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి కలెక్టర్‌తోపాటు డిఆర్ఒ సత్యనారాయణ హాజరై ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి, అర్జీదారుడు సంతృప్తిచెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు. పెండింగ్ బియాండ్ ఎస్ఎల్ఎ, రీఓపెనింగ్ లేకుండా అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీలను పరిష్కరించాలన్నారు. అనంతరం ప్రజలను నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

22 నుంచి రిలే నిరాహార దీక్షలు

ప్రజాశక్తి - రాయచోటి

ఈనెల 22 నుంచి అక్టోబర్ 31 వరకు రిలే నిరాహార దీక్షలు చేపడుతున్నట్లు ఎపిజిఇఎ జిల్లా అధ్యక్షులు ఎరపరెడ్డి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. సోమవారం కార్యాలయంలో ఉద్యోగులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షులు కె.ఆర్.సూర్యనారాయణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి. ఆస్కార్ రావు నేతృత్వంలో అక్టోబర్ వరకు నిర్వహించబోయే ఆందోళన కార్యక్రమాలను జయప్రదం చేయాలని కోరారు. ఈనెల 25న రాయచోటి, 26న రాజంపేట, 27న మదనపల్లె,29న లక్కిరెడ్డిపల్లె, 30న వాయల్పాడు, జూన్ 1న పీలేరు, జూన్ 2న తంబళ్లపల్లె, జూన్ 5న కోడూరు నియోజకవర్గాల్లో దీక్షలుంటాయని చెప్పారు. అన్ని సంఘాలు, ప్రభుత్వ ఉద్యోగాలు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో జిల్లా కోశాధికారి సుధాకర్‌రాజు, జిల్లా ఉపాధ్యక్షులు రెడ్డినాయక్, వెంకటేశ్వర్లు, రాయచోటి తాలూకా అధ్యక్ష కార్యదర్శులు ఓ.సాయికుమార్, సుజిత్, తాలూక నాయకులు హరి, వల్లి, రఘుశంకర్, పెన్షనర్స్ జిల్లా అధ్యక్షులు పి.రాజా పాల్గొన్నారు.

మాట్లాడుతున్న శ్రీనివాసరెడ్డి

ప్రేమ జంట ఆత్మహత్య

అనంతపురం జిల్లా వాసులుగా గుర్తింపు

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

అన్నమయ్య జిల్లా మదనపల్లె మండలం, కొత్తవారిపల్లి పంచాయతీ, పూలవాండ్లపల్లి సమీపంలోని అబ్బగొంది చెరువు దగ్గర ప్రేమ జంట ఆత్మహత్య చేసుకున్న విషాదకర సంఘటన ఆదివారం రాత్రి వెలుగు చూసింది. రూరల్ పోలీసుల కథనం మేరకు వివరాలు.... అనంతపురం జిల్లా కూడేరు మండలం ఉదురిపికొండకు చెందిన బోయ రమణ కుమార్తె బి.వినీషా (17), అదే ఊరికి చెందిన ధనంజయ కుమారుడు ముత్తులూరు వెంకటనాయుడు (28) గత కొన్ని సంవత్సరాలుగా ప్రేమిచుకుంటున్నారు. వీరి ప్రేమ విషయం అమ్మాయి ఇంట్లో తెలియడంతో అమ్మాయి తండ్రి గతంలో కూడేరు పోలీస్‌స్టేషన్లో కేసు పెట్టారు. ఈ నేపధ్యంలో ఈ నెల 9న ఇద్దరు ఇంటి నుంచి పారిపోయారు. మొదట తిరుమలకు వెళ్లి పెళ్లి చేసుకుని తిరుగు ప్రయాణంలో చనిపోవాలనుకున్నారు. కానీ ముందుగానే అబ్బగొంది అడవికి వచ్చి ఒకే చున్నీతో మూడు రోజుల క్రితం ఓ చెట్టుకు ఉరేసుకున్నారు. మృతదేహాలను ఆదివారం రాత్రి స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. చీకటిగా ఉండటంతో సోమవారం ఉదయం రూరల్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం స్థానిక జిల్లా ఆసుపత్రికి తరలించారు. అనంతపురం జిల్లా వాసులుగా గుర్తించి వారి తల్లిదండ్రులకు సమాచారం అందించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

ఆత్మహత్యకు చేసుకున్న ప్రేమ జంట

తక్షణమే బకాయిలు విడుదల చేయాలి

ప్రజాశక్తి - రాయచోటి

రాష్ట్రంలో విద్యార్థులకు తక్షణమే జగనన్న విద్యా, వసతి దీవెన బకాయిలను విడుదల చేయాలని టిఎన్ఎస్ఎఫ్ పార్లమెంట్ అధ్యక్షులు పోలి శివకుమార్ పేర్కొన్నారు. సోమవారం తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు ఆదేశానుసారం టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 2019-20 నుంచి 2021-22, 2022-23, విద్యా సంవత్సరాలకు సంబంధించి, విద్యార్థులకు రావాల్సిన బకాయిలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకు ప్రభుత్వ బకాయిలు విడుదల చేయకపోవడం వల్ల కళాశాల విద్యార్థులకు సర్టిఫికెట్ ఇవ్వడానికి నిరాకరిస్తున్నారు. విద్యార్థుల ఇవ్వాల్సిన విద్యా దీవెన వసతి దీవెన, ప్రభుత్వ కళాశాల మాత్రం ఎటువంటి మినహాయింపులు ఇవ్వమని ఉత్తర్వులు జారీ చేయడం లేదని వాపోయారు. ప్రభుత్వ బకాయిలు విడుదల చేయకపోవడం వల్ల విద్యార్థులు వారు చదువుకున్న చదువుకు సరైన సర్టిఫికెట్లు పొందలేకపోతున్నారున్నారు. కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ పార్లమెంట్ అధ్యక్షులు కటారి శివా యాదవ్, నియోజకవర్గ అధ్యక్షులు నీలం దేవేంద్రప్రసాద్, టిఎన్ఎస్ఎఫ్ రాయచోటి నియోజకవర్గ నాయకులు బ్రహ్మానందరెడ్డి, ధనుంజయ్,రఘురామ్, సతీష్ పాల్గొన్నారు.

అంతర పంటలతో అధిక ఆదాయం

ప్రజాశక్తి-వాల్మీకిపురం

ప్రకృతి వ్యవసాయంలో అంతర పంటల ద్వారా అధిక ఆదాయంతో పాటు భూసారం కూడా పెరుగుతుందని రైతు సాధికార సంస్థ రాష్ట్ర ప్రాజెక్టు ఎగ్జిక్యూటివ్ రాజేష్, జిల్లా ప్రాజెక్టు మేనేజర్ యశోదమ్మ అన్నారు. సోమవారం మండలంలోని జర్రావారిపల్లి, అయ్యవారిపల్లిలో ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో 30రకాల విత్తనాలతో సాగు చేసిన ప్రీమాన్ సూన్ డ్రై సోయింగ్, పెరటి తోటలు, ఏ గ్రేడ్ మోడల్ పంటలను మధ్యప్రదేశ్ రాష్ట్రంకు చెందిన 30 మంది మహిళా బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు నిరంతరం ఆదాయం సమకూరేందుకు అంతర పంటలు వేసుకోవడం వలన మంచి ఆదాయంతో పాటు భూసారం కూడా పెరుగుతుందన్నారు. కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది స్వాతి, మునిరా, అనురాధ, హేమలత, పెద్ద రెడ్డెయ్య, శ్రీనివాసులు, రెడ్డిబాష, మహిళా రైతులు పాల్గొన్నారు.

రోగులను పరీక్షిస్తున్న డాక్టర్ కిషోర్‌కుమార్‌రెడ్డి

బొంతలవారిపల్లెలో వైద్య శిబిరం

ప్రజాశక్తి-కలకడ

మండల పరిధిలోని బొంతలవారిపల్లెలో వైద్య శిబిరం నిర్వహించినట్లు ఎర్రకోటపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి ఎంవి.కిషోర్‌కుమార్‌రెడ్డి తెలిపారు. కదిరియాచెరువు సచివాలయం పరిధిలో ఉన్న బొంతలవారిపల్లి గ్రామంలో వైద్యాధికారి ఫ్యామిలీ ఫిజిషియన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ గర్భిణులకు వైద్య పరీక్షలు నిర్వహించి, కష్టతరమైన వారిని గుర్తించి ఉన్నత స్థాయి వైద్యశాలలకు రెఫర్ చేసినట్లు తెలిపారు. హిమో గ్లోబిన్ తక్కువ శాతం ఉన్న వారిని గుర్తించి సుక్రోజ్, ఐరన్ మందులను ఇచ్చినటుట్ల పేర్కొన్నారు. 50 సంవత్సరాలు పైబడిన వారందరినీ ఫ్యామిలీ పిజిషన్ కార్యక్రమానికి పిలవాలని షుగరు , బిపి పరీక్షలు నిర్వహించి ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని తెలిపారు. కార్యక్రమంలో ఎంపిహెచ్ఇఒ జి.జయరామయ్య, ఎంపిహెచ్ఎన్ షేక్.ముజీబ్ బాషా, బి.రెడ్డమ్మ. ఎంఎల్‌హెచ్‌పి ఎస్.లావణ్య, డేటా ఎంట్రీ ఏ.రోజా, పైలట్ ఏ.రమేష్‌బాబు, ఆశకార్యకర్త బి. కుమారి పాల్గొన్నారు.

వడదెబ్బపై అప్రమత్తంగా ఉండండి

ప్రజాశక్తి-నిమ్మనపల్లి

ప్రస్తుతం వేసవి కాలం కావడంతో దినదినానికి పగటి ఉష్ణోగ్రతలు అధికమవుతున్నాయని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని స్థానిక మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జులేఖబేగం తెలిపారు. సోమవారం వారు మాట్లాడుతూ వేసవికాలం మే, జూన్ నెలల్లో భానుడి ప్రభావం కారణంగా పగటిపూట ఉష్ణోగ్రతలు అధికంగా నమోదవుతుంటాయని తెలిపారు. గత రెండు రోజుల నుంచి ఎండ తాకిడి పెరిగిందని అన్నారు. దీని ప్రభావంతో వడదెబ్బకు ప్రజలు గురవుతారని, తగిన జాగ్రత్తలు తీసుకోవడానికి అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పిల్లలు, వృద్ధులు, గర్భవతులు, బాలింతలు, అనారోగ్య సమస్యలతో బాధపడే వారు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు అవసరమైతే తప్ప ప్రజలు బయటకు రావద్దని అన్నారు. వాంతులు, విరోచనాలు, తలతిరగడం, నీరసించిపోవడం వంటివి వడదెబ్బ లక్షణాలని తెలిపారు. వడదెబ్బను తట్టుకోవడానికి తరచూ నీరు తీసుకోవాలని, లేతరంగు దుస్తులను ధరించాలని, గొడుగు వాడాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి ఎఎన్ఎం, ఆశా కార్యకర్త, ఎంఎల్‌హెచ్‌పి, మినీ హెల్త్ సెంటర్ల వద్ద ఒఆర్ఎస్ ద్రావణం అందుబాటులో ఉంటుందని, అవసరమైన ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన చెన్నకేశవ

ప్రజాశక్తి-నందలూరు

ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన చెన్నకేశవ

నందలూరు పోలీస్‌స్టేషన్‌కు నూతన ఎస్ఐగా వై.చెన్నకేశవ సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో సైబర్ క్రైమ్ ఎస్ఐగా విధులు నిర్వర్తిస్తూ బదిలీపై నందలూరు ఎస్ఐగా వచ్చారు. గతంలో పుల్లంపేట, రాజంపేట అర్బన్, పెనగలూరు పోలీస్‌స్టేషన్లలో ఎస్ఐగా పనిచేశానన్నారు. ఇసుక అక్రమ రవాణా, ఎర్రచందనం అక్రమ రవాణాకు పాల్పడితే ఉక్కుపాదం మోపు తామని అన్నారు. మండలంలో శాంతియుత వాతావరణాన్ని కల్పించేందుకు కృషి చేస్తానని అందుకు ప్రజలు తమ వంతు సహాయ సహకారాలు అందించాలని కోరారు.

రెవెన్యూ సమస్యలను సత్వరమే పరిష్కరించండి

ప్రజాశక్తి-గాలివీడు

రెవెన్యూ సమస్యలను ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని తహాశీల్దార్ దైవాదినం పేర్కొన్నారు. సోమవారం విఆర్‌ఒలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్పందన అర్జీలను 24 గంటల్లో పూర్తి చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో విఆర్‌ఒలు అరవిందరెడ్డి , సుధాకర్, వెంకటేష్, అల్లాబకాష్, శ్రీనివాసులు, యశోదమ్మ పాల్గొన్నారు.

నాడు-నేడు పనులను సకాలంలో పూర్తిచేయాలి

ప్రజాశక్తి-గాలివీడు

నాడు-నేడు రెండో విడత పనులు ప్రాథమిక ఉన్నత పాఠశాలలో సకాలంలో పూర్తి చేయాలని ఎంపిపి జల్లా సుదర్శన్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఎంపిడిఒ శేఖర్ నాయక్ అధ్యక్షతన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు రోజుల్లో సిమెంట్ కూడా సప్లై అందుబాటులో వస్తుందని, పనులు సకాలంలో పూర్తి చేయడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంఇఒ చక్రేనాయక్, ప్రధానోపాధ్యాయులు సుధాకర్‌రెడ్డి , ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థుల హాల్‌టికెట్లను పరిశీలిస్తున్న సిబ్బంది

'అన్నమాచార్య'లో ఎంసెట్ ఆన్‌లైన్ పరీక్ష

ప్రజాశక్తి - రాజంపేట

రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న ఎంసెట్-2023 ఆన్‌లైన్ పరీక్షను స్థానిక అన్నమాచార్య ఇంజినీరింగ్ కళాశాలలో ఈనెల 15 నుంచి 23వ తేది వరకు నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్.ఎం.వి.నారాయణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంసెట్ పరీక్షను దాదాపు 2700 మంది విద్యార్థులు రాస్తున్నారని, ఇందులో మొదటి రోజు సోమవారం ఉదయం 185 మందికి గాను 177 మంది ఎంసెట్ ఆన్ లైన్ పరీక్షకు హాజరయ్యారు, మధ్యాహ్నం 185 మంది విద్యార్థులకుగాను 172 మంది ఆన్ లైన్ పరీక్షకు హాజరైనట్లు ప్రిన్సిపల్ వెల్లడించారు. విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా కట్టుదిట్టంగా పరీక్షలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. కళాశాల వ్యవస్థాపకులు డాక్టర్ చొప్పా గంగిరెడ్డి, చైర్మన్ డాక్టర్ సి.రామచంద్రారెడ్డి, వైస్ చైర్మన్ చొప్పా ఎల్లారెడ్డి, చొప్పా అభిషేక్‌రెడ్డి, పరీక్ష నిర్వహణ అధికారులు ఎం.మారుతీ ప్రసాద్, టి ఎన్.రంగనాథన్‌లు తమ కళాశాలను ఎంసెట్ ఆన్‌లైన్ పరీక్ష కేంద్రంగా ఎన్నుకోవడంపై హర్షం వ్యక్తం చేశారు.

మహారాజశ్రీ లక్కిరెడ్డిపల్లి జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో

E.P.No.7/2020 in
O.S.No.12/2008

1. Shaik Chand basha died his LRs
2. SMd Habibullah.

... Petitioner/DHr

Vs

1.Kavali Lakshumanna (died)his LRs
2.Kavali Chandra Sekhar @ Chandra
3.Kavali Eeswaramma, D/o late kavali Lakshumanna (R3) all are r/o kummarapalli (v) Eguvagottiveedu (v)& (post), Galiveedu manadal, Kadapa dt.

...Respondents/JDrs

3వ రెస్పాండెంట్/JDr No.3కి నోటీసు

పై నెంబర్‌లో పిటిటిషనర్/DHr వారు 3వ రెస్పాండెంట్/JDr No.3 అయిన మీ పై E.A.No. 1/2022తో పాటు E.P.No.7/2020 దాఖలు చేసి యున్నారు. మీరు 17.05.2022 వ తేదీన ఉదయం 10.30 గంటలకు వకీలు ద్వారా గానీ, ఖుద్దున గానీ హాజరై మనవి చేసుకోవలెను. లేనిచో రాజశ్రీ కోర్టు వారు మీ పరోక్షమున తీర్మానించెదరు.

//బై ఆర్డర్ ఆఫ్ ది కోర్టు//

V. BALAJI REDDY &
SHAIK SHAW
Advocates for the petitioner

చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి : టిడిపి

ప్రజాశక్తి- రాయచోటి

రాయచోటి : పాదయాత్రలో రమేష్‌కుమార్‌రెడ్డి, సుగవాసి ప్రసాద్‌బాబు

రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలని మాజీ ఎమ్మెల్యే ఆర్. రమేష్ కుమార్ రెడ్డి, టిడిపి నియోజకవర్గ నాయకులు సుగువాసి ప్రసాద్‌బాబు పేర్కొన్నారు. సోమవారం తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు యువగళం పాదయాత్ర వంద రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా సంఘీభావ యాత్ర నిర్వహించారు. అన్నమయ్య సర్కిల్ నుంచి సాగిన పాదయాత్రలో పలు కూడళ్లలో ఉన్న విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పాదయాత్రలో దారి పొడవునా బాణసంచాలు పేలుస్తూ గజమాలలు వేస్తూ పాదయాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా టిడిపి పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌బాబు యువ గళం పాదయాత్రతో వైసిపి ప్రభుత్వానికి గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయని పేర్కొన్నారు. వైసిపి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రజలను చైతన్యవంతం చేసి పార్టీని గెలిపించాలని సూచించారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గాజుల ఖాదర్ బాషా, జడ్‌పిటిసి మాజీ సభ్యులు నర్సారెడ్డి, టిడిపి పట్టణ అధ్యక్షులు ఖాదరవల్లి, రూరల్ అధ్యక్షులు మురికినాటి వెంకటసుబ్బారెడ్డి, టిడిపి నాయకులు రామాంజనేయులు, సుగువాసి శ్రీనివాసులు, టిడిపి పార్లమెంట్ అధికార ప్రతినిధి వతన్ నిస్సార్, పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. **బి.కొత్తకోట :** టిడిపి నాయకులపై వైసిపి ప్రభుత్వం పెట్టే అక్రమ కేసులకు బయపడేది లేదని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహణ కార్యదర్శి ఎం.ఎస్.ఫర్వీన్ తాజ్ పేర్కొన్నారు. మదనపల్లి జిల్లా సాధన కోసం జెఎసి ఆధర్యంలో తంబళ్లపల్లి నియోజకవర్గం బి.కొత్తకోటలో జరిగిన నిరసన కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి దొమ్మలపాటి రమేష్‌తో పాటు 22 మందిపై తప్పుడు కేసులు పెట్టి కోర్టుల చుట్టూ తిప్పుతున్నారని అన్నారు. సోమవారం మదనపల్లి కోర్టుకు హాజరైనట్లు తెలిపారు. కార్యక్ర మంలో చిక్కిలాల బాబు, వెంకటేశ్వర్లు,మనోహర్ రెడ్డి, నూర్‌అహ్మద్, గట్టుచంద్ర, డి.నారాయణ, మొటుకు శివ, తలారి మంజు పాల్గొన్నారు. **రైల్వేకోడూరు :** యువగళం పాదయాత్ర ప్రారంభించి నేటికి వంద రోజులు పూర్తయిన సందర్భంగా కస్తూరి ఆధ్వర్యంలో లోకేష్ కు సంఘీభావంగా టిడిపి శ్రేణులు పాదయాత్ర నిర్వహించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు ప్రముఖ పారిశ్రామికవేత్త మాచినేని విశ్వేశ్వర నాయుడు, కమతంనాగరాజు, గునిపాటి చెన్నరాయుడు, ముక్కర శంకరయ్య నాయుడు, అనిత దీప్తి, రమేష్, చిన్న పాల్గొన్నారు. **పీలేరు:** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు చేపట్టిన యువగళం పాదయాత్రకు ప్రజల నుంచి విశేష ఆదరణ లభిస్తోందని పీలేరు నియోజకవర్గం ఇన్‌చార్జి జాతీయ ప్రధాన కార్యదర్శి నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి తెలిపారు. యువగళం పాదయాత్ర ప్రారంభమై 100 రోజులు పూర్తయిన సందర్భంగా, రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న సంఘీభావ యాత్రల్లో భాగంగా, సోమవారం పీలేరు-చిత్తూరు మార్గంలోని సబ్ స్టేషన్ నుంచి కిషోర్ కుమార్ రెడ్డి టిడిపి శ్రేణులతో కలిసి సంఘీభావ పాదయాత్రను చేశారు. కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు మల్లారపు రవి ప్రకాష్ నాయుడు, మాజీ జడ్‌పిటిసి డాక్టర్ మల్లెల రెడ్డి బాష, కోటపల్లి బాబు రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు వారణాసి శ్రీకాంత్ రెడ్డి, పురం రామ్మూర్తి, లక్ష్మీ కర, పోలిశెట్టి సురేంద్ర, కంచు సూరి, రమణారెడ్డి, మహమ్మద్ పీర్, రెడ్డప్ప రెడ్డి, అమర్నాథరెడ్డి, తదితర నాయకులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు, పాల్గొన్నారు. **మదనపల్లె అర్బన్ :** మదనపల్లి పట్టణంలో మాజీ శాసనసభ్యులు, నియోజకవర్గ ఇన్చార్జి దొమ్మలపాటి రమేష్ అధ్యక్షతన, తెలుగుదేశం పార్టీ యువ నాయకులు జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్ర 100 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా మదనపల్లె లో ప్రజలను చైతన్య పరుస్తూ 7 కి.మీ సంఘీభావ పాదయాత్ర ను నిర్వహించారు. కార్యక్రమంలో మదనపల్లి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే షాజహాన్ బాషా, పట్టణ అధ్యక్షులు భవాని ప్రసాద్, మాజీ టౌన్ బ్యాంకు చైర్మన్ నాదెళ్ల విద్యా సాగర్, రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిది అర్జె వెంకటేష్, పట్టణ ఉపాధ్యక్షులు యశస్వీరాజ్, చాణుక్య తేజ, ఎర్రబల్లి వెంకటరమణా రెడ్డి, తెలుగుయువత ప్రభాకర్‌లు పాల్గొన్నారు.

విద్యార్థులు నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలి

ప్రజాశక్తి-కురబలకోట

విద్యార్థులు నైపుణ్యం సాధిస్తేనే వ్యక్తిగతంగా, వృత్తిపరంగా అభివృద్ధి చెందవచ్చని నాంది ఫౌండేషన్, మహీంద్రా ప్రైడ్ సంయుక్తంగా సాఫ్ట్ స్కిల్స్ ప్లేసెమెంట్ ట్రైనింగ్ అధికారి గణేష్ అన్నారు. సోమ వారం మిట్స్ ఇంజినీరింగ్ బి.టెక్ మూడవ సంవత్సరము చదువుతున్న విద్యార్థులకు శిక్షణను ఏర్పాటు చేసినారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో జాబ్ పొజిషన్స్‌కు బలమైన కమ్యూనికేషన్, ఆప్టిట్యూడ్, సాఫ్ట్ స్కిల్స్ అవసరం ఉందని ఎన్నో సర్వే రిపోర్ట్ వెల్లడించింది అని, విద్యార్థులు వీటిపై అవగాహన పెంచుకోవాలని ట్రైనర్ అల్లవరపు గీత అన్నారు. కార్యక్రమంలో గణేష్ నిడమర్తి, మిత్ర మనోహర్, తపస్వి, అయేషాషేక్, వైస్ ప్రిన్సిపల్ రామ నాథన్, ప్లేసెమెంట్ ఆఫీసర్ ద్రుపద్‌వర్మ పాల్గొన్నారు.

ఉపాధి కూలీలకు మౌలిక వసతులు కల్పించాలి

పుల్లంపేట : ఉపాధి కూలీలకు మౌలిక వసతులు కల్పించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎం.జయరామయ్య, మండల కార్యదర్శి నాగిపోగు పెంచలయ్య, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు చెంగయ్య తెలిపారు. సోమవారం మండల పరిధిలోని టీ.కమ్మ పల్లె బలిజ పల్లెలో ఉపాధి హామీ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవిని దృష్టిలో ఉంచుకొని ఉపాధి కూలీలకు పని ప్రదేశాలలో మంచినీరు, మజ్జిగ ఏర్పాటు చేయాలని అన్నారు. ఆన్‌లైన్ ఫోటో యాప్ మాస్టర్ రద్దు చేయాలని, రెండు పూటలా పని విధానాన్ని, ఫోటో విధానాన్ని రద్దు చేసి పాత పద్ధతిని కొనసాగించాలని తెలిపారు. 200 రోజులు తన్ని కల్పించి, నేటి నిత్యావసరాల ధరలకు అనుగుణంగా రోజుకు రూ 600 కూలీ కల్పించాలని, భూమిలేని నిరుపేదలకు సాగు భూమిని కేటాయించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వెంకటేష్, వ్యవసాయ కార్మికులు పాల్గొన్నారు.

ప్రభుత్వ రాయితీలు సద్వినియోగం చేసుకోండి

ప్రజాశక్తి-రామసముద్రం

మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ఉద్యానశాఖ అధికారి ఈశ్వర్ ప్రసాద్‌రెడ్డి ఆధ్వర్యంలో రైతులకు మైక్రో ఇరిగేషన్ పై అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం సబ్సిడీపై డ్రిప్, స్ప్రింక్లర్లు , ఇరిగేషన్ రాయితీ ద్వారా రైతులకు అందిస్తున్నట్లు తెలిపారు. అలాగే 5 ఎకరాలలోపు భూమి ఉన్న రైతులకు 90 శాతం రాయితీ ద్వారా అందించనున్నట్లు తెలిపారు. అలాగే 5 ఎకరాల పైన ఉన్న రైతులకు 70 శాతం రాయితీతో బిందు తుంపర్ల సేద్యానికి సబ్సిడీపై పరికరాలు అందించనున్నట్లు తెలిపారు. బొప్పాయి,అరటి,జామ,దానిమ్మ , డ్రాగన్ ఫ్రూట్ వంటి పంటలకు ఎకరాకు రూ. 6000 నుండి రూ.9500 సబ్సిడీ అందించనున్నట్లు తెలిపారు. ప్రతి రైతు తాను సాగు చేసిన పంటము ఈ క్రాప నందు రిజిస్ట్రేషన్ చేసుకొని ప్రభుత్వం అందించే నష్టపరిహారం క్రాప్ ఇన్సూరెన్స్, సున్నావడ్డీ, మద్దతుధర పొందాలని అన్నారు. క్రార్యక్రమంలో ఎంపిపి కుసుమకుమారి, .జడ్‌పిటిసి సిహెచ్ రామ చంద్రారెడ్డి, సింగల్ విండో అధ్యక్షులు కేశవరెడ్డి, కన్వీనర్ భాస్కర్‌గౌడ్ , సర్పంచులు, ఎంపిటిసిలు, రైతులు పాల్గొన్నారు.

క్రికెట్ పోటీల్లో అరవపల్లెపై కుమ్మరపల్లి విజయం

ప్రజాశక్తి-నందలూరు

మండలంలోని నాగిరెడ్డిపల్లె మేజర్ గ్రామపంచాయతీ, అరవపల్లె లోని నందలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో జరుగుతున్న, నందలూరు ప్రీమియర్ ఏడవ సీజన్లో భాగంగా నిర్వహిస్తున్న, ఓపెన్ టుఆల్ హార్డ్ టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ లో సోమవారం ఉదయం జరిగిన మ్యాచ్‌లో కుమ్మరపల్లె జట్టు జూనియర్ లెవెన్స్ అరవపల్లెపై విజయం సాధించింది. మొదటి బ్యాటింగ్ చేసిన జూనియర్ లెవెన్స్ జట్టు 106 పరుగులు చేయగా విజయలక్ష్యంతో బరిలోకి దిగిన కుమ్మరిపల్లి జట్టు 107 పరుగులు చేసి విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన గుండు సుదర్శన్ రెడ్డి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ గా ఎంపిక చేశారు. సీనియర్ క్రికెట్ ప్లేయర్లు శివశంకర్, ప్రభాకర్, సాయి, చామంచి హరిలు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ ట్రోఫీని అందించారు.

ప్రమాదాల నివారణ మనందరి బాధ్యత

పీలేరు : పీలేరు సర్కిల్ పరిధిలో రోడ్డు ప్రమాదాల నివారణ మనందరి బాధ్యతని పీలేరు అర్బన్ సిఐ మోహన్ రెడ్డి తెలిపారు. సోమవారం సాయంత్రం సిఐ స్థానిక చిత్తూరు రోడ్డులోని రైల్వే గేటు సమీపంలో వాహనదారులతో రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ రోజు రోజుకూ రోడ్డు ప్రమాదాల సంఖ్య పెరుగుతోందని అన్నారు. వాహనదారులు తమ వాహనాలను వేగంగా, నిర్లక్ష్యంగా నడపుతుండడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం, సెల్‌ఫోన్లో మాట్లాడుతూ వాహనాలు డ్రైవ్ చేయడం కూడా ప్రమాదాలకు కారణ మవుతూందని చెప్పారు. ప్రమాదాల నివారణలో పీలేరు పోలీస్ సర్కిల్ ప్రథమ స్థానంలో ఉండేలా చూసుకోవలసిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందని తెలిపారు. సమావేశంలో పోలీసు వాహనదారులు పాల్గొన్నారు.

జగనన్న పాలవెల్లువపై అవగాహన

ఎద్దమండ్యం : పాడి రైతులను ఆర్థికంగా ఆదుకోవడం కోసము ముఖ్యమంత్రి వైఎస్.జగన్ మోహన్‌రెడ్డి జగనన్న పాల వెల్లువ పథకం ప్రవేశపెట్టారని ఎంపిడిఒ శ్రీధర్‌రావు పేర్కొన్నారు. సోమవారం స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో జగనన్న పాల వెల్లువ పథకం కింద మండలం లోని 59 పాల సేకరణ కేంద్రాల ఏజెంట్లకు, నోడల్ ఆఫీసర్లకు పాల సేకరణ మెషీన్లు ఆపరేట్ చేసే విధానం మీద మండల స్థాయి ఒకరోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో జగనన్న పాల వెల్లువ పథకం జిల్లా కో-ఆర్డినేటర్ నవీన్, అనమయ్య జిల్లా అమూల్ పాల సేకరణ అధికారి లక్ష్మీ కాంత్, ఎంపిపి పూర్ణచంద్రిక, రమేష్ జడ్‌పిటిసి పీరమ్మ దొరస్వామి, ఖాదర్ వల్లి , వేటనరీ డాక్టర్ విక్రమ్‌రెడ్డి, ఉస్మాన్ ఇఒఆర్‌డి జనార్దన్, వెలుగు ఎపిఎం మధు, ఎపిఒ మురళి రూట్ ఆఫీసర్లు, పంచాయతీ సెక్రటరిలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు

అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

-ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు

ప్రజాశక్తి-రైల్వేకోడూరు

అభివృద్ధి సంక్షేమమే ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు పేర్కొన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా సోమవారం మధ్యాహ్న పట్టణ పరిధిలోని గ్రామ సచివాలయ-4 పరిధిలోని వెంకటేశ్వరపురం ఎస్‌టి కాలనీలో ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను కొరముట్ల ప్రజలకు వివరిస్తూ, ప్రజల నుంచి వస్తున్న విన్నతులను, సమస్యలను అప్పటికప్పుడు సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరించారు. పాంశాలల్లో జరుగుతున్న నాడు-నేడు పనులను పరిశీలించారు. ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా లేదా అని ప్రజలను అడిగి తెలుసు కున్నారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలను వర్తింప జేస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజ రెడ్డి, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ సుకుమార్ రెడ్డి, వైసిపి స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ హేమన వర్మ, జడ్‌పిటిసి రత్నమ్మ, పట్టణ కన్వీనర్ రమేష్, సర్పంచ్ శివయ్య, హరికృష్ణ రెడ్డి, ఎంపిటిసిలు పుష్పలత, మల్లికార్జున, గ్రామ సచివాలయ కన్వీనర్ సావిత్రమ్మ, గునిశెట్టి రమేష్, కరీముల్లా, నాగరాజు, శంకరయ్య, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

ఐటిఐలో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాశక్తి-తంబళ్లపల్లి

మండలంలోని టిఎన్‌విఎస్‌ఆర్‌ఎన్ ప్రభుత్వ ఐటిఐలో 2023-24 సంవత్సరానికి అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ ఐ.శేషారెడ్డి పత్రికా విలేకరులకు తెలిపారు. ఫిట్టర్, సివిల్, ఎలక్ట్రీషియన్ గ్రూపుల్లో ప్రవేశానికి కొరకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆయన తెలిపారు. పదవ తరగతి పాసైన అభ్యర్థులు iti.ap.govt.in అనే పోర్టల్లో తమ పేర్లను వివరాలను నమోదు చేసుకోవాలని తెలిపారు. రిజిస్ట్రేషన్ అనంతరం అభ్యర్థులందరూ ఐటిఐకి వెళ్లి సర్టిఫికెట్లు వెరిఫికేషన్ చేసుకోవాలన్నారు. వెరిఫికేషన్ చేసుకున్న అభ్యర్థులు మాత్రమే అడ్మిషన్లకు అర్హులన్నారు. ఈ ప్రక్రియ జూన్ 6వ తేదీ 2023 సాయంత్రం ఐదు గంటల వరకు ఆసక్తి గల అభ్యర్థులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఐటిఐలో అడ్మిషన్లు పొంది సాంకేతిక రంగంలో ఉన్నతమైన జీవితాన్ని పొందాలని అన్నారు.

వెలుగు కన్వీనర్ భాగ్యలక్ష్మికి సన్మానం

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

పట్టణ పరిధిలోని అమ్మ చెరువు మిట్ట వద్ద గల వెలుగు సంస్థల కన్వీనరుగా బాధ్యతలు నిర్వహిస్తున్న అర్.భాగ్యలక్ష్మిని విభిన్న ప్రతిభావంతుల హక్కుల పరిరక్షణ కోసం ప్రభుత్వం రాష్ట్రస్థాయి సలహా మండలి ప్రతినిధిగా ఎన్నుకున్న సందర్భంగా సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయంలో ఘనంగా సత్కరించారు. ధాత్రి ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు డాక్టర్ స్వాతి చక్రపాణి, గీత మురళి వెలుగు సంస్థకు విచ్చేసి అభినందనలు తెలిపారు. అర్.భాగ్యలక్ష్మిని మునిగోపాల కృష్ణ ఆధ్వర్యంలో స్థానిక జిఆర్‌టి హైస్కూలులో దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు. డాక్టర్ స్వాతి చక్రపాణి మాట్లాడుతూ విభిన్న ప్రతిభావంతులకు మరెన్నో బాధ్యతాయుతమైన సేవలు అందించాలని ఆకాంక్షించారు.

హార్సిలీహిల్స్‌ను సందర్శించిన ఎపిఇఆర్‌సి చైర్మన్

ప్రజాశక్తి-బి.కొత్తకోట

మండలంలోని ప్రముఖ పర్యాటక కేంద్రమైన హార్సీలీహిల్స్‌ను ఎపిఇఆర్‌సి చైర్మన్, విశ్రాంత న్యాయమూర్తి సి.వి.నాగార్జునరెడ్డి సందర్శించారు. ఈ నేపథ్యంలో విద్యుత్ అధికారులైన మదనపల్లి ఇఇ రాజశేఖర్ రెడ్డి, ఎడిఇ సురేంద్ర నాయక్, లైన్ ఇన్స్పెక్టర్ రామలింగారెడ్డి, బి.కొత్తకోట తహశీల్దార్ ధనంజయులు హార్సీలీహిల్స్ వెళ్లి ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి పలు అంశాలపై చర్చించారు. ప్రజలకు నిస్వార్థమైన సేవలు అందించాలని సూచించారు. ఈ సందర్భంగా నాగార్జునరెడ్డి మాట్లాడుతూ హార్సీలీ హిల్స్ ఎంతో ఆహ్లాదకరమైన వాతావరణానికి ప్రసిద్ధిగాంచిందని అన్నారు. ఇటువంటి ఆహ్లాదకరమైన వాతావరణంలో గడపడం గొప్ప అనుభూతిని ఇస్తుందన్నారు. గతంతో పోల్చుకుంటే హార్సీలీహిల్స్ అభివృద్ధి సాధించిందని, పర్యాటకులకు మెరుగైన వసతులు కల్పిస్తున్నారని కితాబు నిచ్చారు. అనంతరం విద్యుత్ శాఖ అధికారులు ఆయనకు ఘనమైన వీడ్కోలు పలికారు.

విద్యార్థులకు ఆర్థిక సాయం

ప్రజాశక్తి-పుల్లంపేట

మండల పరిధిలోని స్థానిక ఎస్‌బివిడి సభ హైస్కూల్‌లో 2023-24 పదవతరగతి పరీక్ష ఫలితాలలో ఉత్తమ ఫలితాలు సాధించిన మొదటి ఐదు మంది విద్యార్థులకు ప్రథమ బహుమతి పి. భువనకి రూ.10వేలు, రెండవ బహుమతి ఎస్. హాజీజా కౌశల్ కి రూ.8వేలు, మూడవ బహుమతి బి. గౌతమికి రూ.6వేలు, నాలుగవ బహుమతి ఎస్. మేఘనాకు రూ.4వేలు, ఐదవ బహుమతి సి. తరుణ్ కుమార్‌కు రూ.3వేలు రూపాయలు స్థానిక ఎంపిటిసి భోగా వెంకటసుబ్బమ్మ విద్యార్థులకు అందించారు. కార్యక్రమంలో భోగా పార్థసారథి, పాఠశాల ఉపాధ్యాయులు మురళి పాల్గొన్నారు.

ఘనంగా అభయాంజనేయ స్వామి గ్రామోత్సవం

పుల్లంపేట : మండల పరిధిలోని అనంతంపల్లి గ్రామ సమీపాన ఉన్న మట్టి కాలం నాటి శ్రీ కోటగడ్డ అభయాం జనేయ స్వామి బ్రహ్మోత్సవం సోమవారం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ గ్రామోత్సవం అనంతంపల్లి , జానకి పురం, అప్పయ్య రాజుపేట, పెరియవరం, రామక్కపల్లి, తదితర గ్రామాల మీదుగా శివశర్మ పురోహితుడు ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో నారాయణరెడ్డి, ఆత్రేయ, ప్రవీణ్ కుమార్ రెడ్డి, వెంకటరమణ, పోలీ చంగల్ రెడ్డి, కిషోర్, చింటూ, హర్షవర్ధన్, వంశి, భరత్ కుమార్‌రెడ్డి గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రతి కూలీకి జాబ్ కార్డు ఇవ్వాలి

ప్రజాశక్తి-నిమ్మనపల్లి

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం లోని కూలీలను ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ వృత్తిదారుల యూనియన్ రాష్ట్ర కార్యదర్శి శోభ సోమవారం ఎంపిడిఒ లీలా మాధవికి వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని ఉపాధి హామీ పథకం లోని కూలీలు పని దినాలు లేక, చేసిన పనులకు వేతనాలను ప్రభుత్వం సకాలంలో చెల్లించకపోవడంతో కుటుంబ పోషణకై వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ప్రభుత్వం వారి డిమాండ్లను పరిష్కరించి వారిని ఆదుకోవాలని కోరారు. మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో ప్రస్తుతం జాబ్ కార్డును ఒక కుటుంబానికి ఒకటి కేటాయించారని, అలాకాకుండా అర్హత కలిగిన ప్రతి కూలీకి జాబ్ కార్డును మంజూరు చేయాలని తెలిపారు. కూలీలు కోరిన వెంటనే అధికారులు పనులను కేటాయించాలని అన్నారు. ఒక్కొక్క కూలికి 200 రోజుల పనిదినాలను కల్పించాలని అన్నారు. దీని ద్వారా ఉపాధి హామీ కూలికి ప్రతిరోజు పని దొరకడం వలన కుటుంబాన్ని పోషించుకోగలుగుతాడని సూచించారు. ప్రభుత్వం వారికి 200 రోజుల పని దినాలను, కూలీలు కోరిన వెంటనే పనులను కల్పించలేని పక్షంలో వారికి నష్టపరిహారాన్ని చెల్లించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. 20 మంది కూలీలతో శ్రమశక్తి సంఘం విధానాన్ని పునరుద్ధరించి, మేట్‌కు ఇచ్చే భృతిని కొనసాగించాలన్నారు. పంచాయతీల ఆధ్వర్యంలో పనులను గుర్తించి, గ్రామసభ ద్వారా పనులను ఆమోదింప చేయాలని తెలిపారు. ఆదివాసీలు, దళితులు, చిన్న రైతుల భూములను సాగు యోగ్యంగా ఉపాధి హామీ పథకం ద్వారా అభివృద్ధి చేయాలని తెలిపారు. కార్యక్రమంలో వ్యవసాయ వృత్తిదారుల యూనియన్ మండల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూములను పేదలకు పంచాలి

రాజంపేట అర్బన్ : భూ కబ్జాదారులు ఆక్రమించుకున్న ప్రభుత్వ భూములను తక్షణమే రెవెన్యూ అధికారులు స్వాధీన పరుచుకుని నిరుపేదలకు పంపిణీ చేయాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పి. మహేష్, బికెఎంయు రాజంపేట నియోజకవర్గ అధ్యక్ష ,కార్యదర్శుల బీదం రాజశేఖర్, గుడిసె నరసింహులు డిమాండ్ చేశారు. సోమవారం సిపిఐ, బి కెఎంయు ఆధ్వర్యంలో తహాశీల్దార్‌కు భూ సమస్యల పైన వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పి.మహేష్, వ్యవసాయ కార్మిక సంఘం బికెఎంయు జిల్లా అధ్యక్షులు పండు గోలమణి, శివరామకృష్ణ దేవరా పాల్గొని మాట్లాడుతూ మండలంలో అన్యాక్రాంతానికి గురైన ప్రభుత్వ బంజర భూములను తక్షణమే రెవిన్యూ అధికారులు స్వాధీనం పరుచుకొని, భూమిలేని నిరుపేద దళిత, గిరిజన, మైనార్టీలకు కోనేరు రంగారావు సిఫార్సు కమిటీ ప్రకారం ప్రతి కుటుంబానికి రెండు ఎకరాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కోడూరురవి, ఉపాధ్యక్షురాలు వెంకటసుబ్బమ్మ, నర్సమ్మ, రాము, లక్ష్మీదేవి, గౌసియా, వెంకటసుబ్బమ్మ, వెంకటయ్య, భవాని పాల్గొన్నారు.

తాగునీటి సమస్యకు పరిష్కారం

రాజంపేట అర్బన్ : మండల పరిధిలోని చవనవారిపల్లెలో చాలా కాలంగా తాగునీటి సమస్య ఎదుర్కొంటున్నట్లు గ్రామస్తులు జడ్‌పిచైర్మన్ ఆకేపాటి అమరనాథరెడ్డి దృష్టికి తీసుకెళ్లగా.. స్పందించిన ఆయన నాలుగు రోజుల్లో పరిష్కరిస్తామని ఇచ్చిన హామీ మేరకు సోమవారం చవనవారిపల్లెలో బోరు వేయించారు. జడ్‌పిటిసి దాసరి పెంచలయ్య ఆధ్వర్యంలో గ్రామస్తులకు తాగునీటి సమస్యను పరిష్కరించారు. కార్యక్రమంలో డిటి రామ్‌మోహన్, లక్ష్మీనారాయణ, రవి, జయరాంనాయుడు, దేవేందర్ నాయుడు, జనార్ధన్ నాయుడు, దేవేందర్ పాల్గొన్నారు.

క్రైం కార్నర్

ఇద్దరు దొంగలు అరెస్టు : డిఎస్‌పి

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

వివరాలు వెల్లడిస్తున్న డిఎస్‌పి చైతన్య

తాళం వేసిన ఇళ్ళనే లక్ష్యంగా చేసుకుని దొంగతనాలకు పాల్పడుతున్న ఇజ్రాయిల్ అనే యువకుడితో పాటు, చైన్ స్నాచింగ్‌కి పాల్పడుతున్న పల్లెపాగ వెంకటసుబ్బయ్య అనే వ్యక్తిని అరెస్టు చేసినట్లు డిఎస్‌పి చైతన్య పేర్కొన్నారు. సందర్భంగా ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తాళం వేసిన ఇళ్లను లక్ష్యంగా చేసుకొని ఇజ్రాయిల్ అనే యువ కుడు పలు దొంగతనాలు పాల్పడ్డాడని, అతని వద్ద నుంచి 88 గ్రాముల బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. రాజంపేట, పుల్లంపేట, ఓబులవారిపల్లె, చిట్వేలి మండలాలలో చైన్ స్నాచింగ్‌కు పాల్పడిన పల్లెపాగ వెంకటసుబ్బయ్యను కూడా అరెస్టు చేసి అతని వద్ద నుంచి 120 గ్రాముల బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. ఇరువురి నుంచి సుమారు రూ.10.5లక్షలు విలువ చేసే బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. వేసవి కాలంలో దొంగల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఇళ్ళు వదిలి ఇతర ప్రాంతాలకు వెళ్లేటప్పుడు పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ఎవరైనా అనుమానితులుగా కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించి సహకరించాలన్నారు. సైబర్ మోసాల పట్ల ప్రజలు అవగాహన కలిగి అప్రమత్తంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో రాజంపేట పట్టణ సిఐ నరసింహారావు, రైల్వేకోడూరు సిఐ విశ్వనాథరెడ్డి, రాజంపేట పట్టణ ఎస్ఐలు వెంకటేశ్వర్లు, లక్ష్మీప్రసాద్ రెడ్డి, ఓబులవారిపల్లె ఎస్ఐ శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు.

పట్టపగలే ఇంటిలో చోరీ

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

పట్టపగలేలో ఇంటిలో దొంగలు చోరీకి పాల్పడిన సంఘటన పట్టణంలో చోటుచేసుకుంది. భాదితుల కథనం మేరకు వివరాలు..మదనపల్లె పట్టణం నీరుగట్టువారిపల్లెలో సోమవారం ఇంటి యజమాని శ్రీనివాసులు, సుగుణ ఇంటికి తాళం వేసి పొలం పనులకు వెళ్లడంతో తాళం వేసిన ఇంటిలో దొంగలు చోరీకి పాల్పడ్డారు. రూ.4లక్షల విలువైన బంగారు నగలు, నగదు అపహరించుకు పోయారు. యజమాని పొలం పనులు ముగించుకొని తిరిగి ఇంటికి వచ్చి చూసేసరికి ఇంటి తాళాలు పగలగొట్టి ఉన్నట్లు గమనించి ఇంటిలోకి వెళ్లి చూడగా ఇంటిలోని బీరువా పగలగొట్టి అందులోని నగదు బంగారం అపహరించుకుపోయారని తెలిపారు. టూ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వ్యక్తి అదృశ్యంపై కేసు నమోదు

ప్రజాశక్తి-కలకడ

వ్యక్తి మిస్సింగ్ పై కేసు నమోదు చేసినట్లు హెడ్ కానిస్టేబుల్ రెడ్డిబాబు తెలిపారు. మండలంలోని బాలయ్యగారిపల్లి పంచాయతీ ఎర్రయ్యగారిపల్లెలో చిత్తూరు-కర్నూలు జాతీయ రహదారిపై మందుల షాపు నిర్వహిస్తున్న పందిళ్ళవారిపల్లె గ్రామాల చెందిన మూగీ రెడ్డయ్య కుమారుడు రెడ్డిప్రసాద్ గత కొంతకాలంగా హెల్త్ కేర్ మెడికల్ షాపు నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నాడని చెప్పారు. కలకడ మంగళపల్లిలో కాపురం ఉంటూ గత నెల 28వ తేదీ ఉదయం 5 గంటలకు ఇంటి నుంచి వెళ్లి తిరిగి రాలేదని ఈనెల 15వ తేదీ వరకు బంధువులు, చుట్టుపక్కల గ్రామాలలో వెతికినా ఆచూకీ తెలియ నందున సోమవారం పోలీస్ స్టేషన్‌కు వచ్చి అతని భార్య కృష్ణకుమారి ఇచ్చిన ఫిర్యాదు మేరకు హెడ్ కానిస్టేబుల్ రెడ్డిబాబు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఈతకు వెళ్లి యువకుడి మృతి

ప్రజాశక్తి-నందలూరు

మండలంలోని నాగిరెడ్డిపల్లి మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని, గాంధీనగర్ కు చెందిన పొలిచెర్ల సంతోష్(15) అనే యువకుడు కన్యకా చెరువులో ఈతకు వెళ్లి మృతి చెందిన సంఘటన సోమవారం సాయంత్రం చోటు చేసుకుంది. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. మృతుడు సంతోష్ తన తోటి మిత్రులతో ఈతకు వెళ్లి, ప్రమాదవశాత్తు నీటిలో మునిగిపోగా, మిత్రులు తోట పాలెంలోని గ్రామస్తులకు తెలపడంతో హుటాహుటిన చెరువు వద్దకు వెళ్లి గాలించగా, సంతోష్ మృతి చెంది ఉన్న సంఘటన చోటుచేసుకుంది. మృతుడు తన అమ్మమ్మ వద్ద ఉండగా, తల్లిదండ్రులు జీవనోపాధి నిమిత్తం కువైట్‌లో ఉన్నారు. ఈ సంఘటనపై సమాచారం అందుకున్న మన్నూరు సిఐ పుల్లయ్య, ఎస్ఐ చెన్నకేశవులు హుటాహుటిన కన్యక చెరువు వద్దకు చేరుకొని, మృతదేహాన్ని శవపరీక్ష నిమిత్తం రాజంపేట ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి, కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.